

వివరాలు లోపలి పేజీలలో

**ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో భారీ మోసం**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
సోమవారం | 13 ఏప్రిల్ , 2026 | పేజీలు : 05

### చెరువు చేపలు మావే అంటూ

# సొసైటీ చెరువుపై ఎస్‌సిల ఆందోళన





**ప్రజాపక్షం/మోతె :** మేము పోసిన చేపలు మాకే దక్కాలని చెరువులో చేపలు ఎవరూ పట్టవద్దని గ్రామానికి చెందిన ఎస్‌సిలు ఆదివారం ఆందోళన చేసిన సంఘటన మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఆందోళన చేసిన వారు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని కన్నె చెరువులో సుమారు 9 నెలల క్రితం ఎస్‌సి కుటుంబాలకు చెందిన తాము చేపలు పోసి రాత్రి వేల కాపాలా కాస్తున్న మమ్ములను చెరువులోకి దిగకుండా సొసైటీ వారు అడ్డుకుంటున్నారని తెలిపారు. గత మూడు నెలల క్రితం సొసైటీ వారు మాపై కేసు పెట్టడంతో పోలీస్ స్టేషన్‌కు వెళ్ళామని అక్కడికి ఎవరు రాలేదన్నారు. ఈ విషయంపై మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ గూడపూరి ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం తుమ్మలపల్లి గ్రామంలో పెద్ద చెరువు కన్నె చెరువు అన్నారు. చెరువు సొసైటీ 1989 సంవత్సరంలో 16 మందితో రిజిస్ట్రేషన్ చేయగా ప్రస్తుతం 42 మంది సభ్యులు ఉన్నారని కన్నె చెరువు ఆయకట్టు సుమారు 25 ఎకరాలు ఉండగా సొసైటీ వారికి తెలియకుండా గ్రామంలో కొందరు చెరువులో చేపలు పోసినట్లు చెపుతున్నారని చెరువు వద్దకు వచ్చి గొడవ పడటంతో పోలీసు వారికి ఫిర్యాదు చేసినట్లు వివరించారు. స్థానిక సర్పంచ్ సహకారంతో ఇరు వర్గాలను సమన్వయం చేసుకొని ఎలాంటి ఘర్షణ చేసుకోవద్దని చెప్పినట్లు తెలిపారు. సొసైటీ వారికి 60 శాతం, చేపలు పోసిన ఎస్‌సి కుటుంబాల వారికి 40 శాతం వాటా తీసుకోవాలని సూచించినట్లు చెప్పారు. అందుకు అంగీకరించని ఎస్‌సి కుటుంబాల వారు పూర్తిగా ఈ చెరువుపై మాకు హక్కు ఉన్నది ఈ చెరువులోని భూములు పట్టా భూములు అంటూ ఆందోళన చేపట్టారు. పోలీసులు, మత్స్యశాఖ అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చేయాలని ఇరు వర్గాలు కోరుతున్నారు.

# మత్తు మాయలో యువత...

### భవిష్యత్తు ఆందోళనకరం



**ప్రజాపక్షం/నాంపల్లి:** దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని చెప్పుకుంటున్న ఈ రోజుల్లో అదే యువత మత్తు బారిన పడుతూ తమ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకుంటుండటం ఆందోళన కలిగించే విషయం.సరదాగా,ఉల్లాసం కోసం ప్రారంభమైన మద్యపానం అలవాటు క్రమంగా బానిసత్వంగా మారి అనేక కుటుంబాల్లో విషాదాన్ని మిగుల్చుతోంది.గతంలో మధ్యవయస్కులకే పరిమితమైన మద్యపానం,ఇప్పుడు పాఠశాలలు,కళాశాలల విద్యార్థుల వరకూ విస్తరించడం గమనార్హం.స్నేహితుల ఒత్తిడి,పబ్ సంస్కృతి,మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కోసం యువత మద్యం వైపు ఆకర్షితులవుతున్నారు. ఇటీవల నిర్వహించిన సర్వేల ప్రకారం 18 నుంచి 25 ఏళ్ల మధ్య వయసు గల యువతలో మద్యపానం చేసే వారి సంఖ్య గత ఐదేళ్లలో గణనీయంగా పెరిగింది.మద్యం ప్రభావం కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే పరిమితం కాదు. చిన్న వయసులోనే కాలేయ సమస్యలు, గుండె సంబంధిత వ్యాధులు, నరాల బలహీనత వంటి సమస్యలు పెరుగుతున్నాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాల్లో యువతే అధికంగా ప్రాణాలు కోల్పోతున్నారు.మత్తులో విచక్షణ కోల్పోయి గొడవలు,గృహహింస,ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం కూడా పెరుగుతోంది.ఇంకా ఆర్థికంగా కూడా యువత కుటుంబాలపై భారంగా మారుతున్నారు. సంపాదనలో ఎక్కువ భాగం మత్తు కోసం ఖర్చు చేయడంతో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. ఈ పరిస్థితి తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది.యువతను ఈ మత్తు బారినుంచి బయటపడేసేందుకు సమగ్ర చర్యలు అవసరం. విద్యాసంస్థల్లో మద్యపాన వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. మత్తుకు బానిసలైన వారికి కౌన్సెలింగ్,పునరావాస కేంద్రాల ద్వారా సరైన చికిత్స అందించాలి.తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ప్రవర్తనపై నిఘా ఉంచడం కూడా కీలకం.మత్తు తాత్కాలిక ఆనందాన్ని ఇస్తుంది కానీ జీవితాంతం నష్టాన్ని మిగుల్చుతుంది. కాబట్టి యువత తమ లక్ష్యాలను గుర్తుంచుకుని వ్యసనాలకు దూరంగా ఉండి, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచిస్తున్నారు.



### ప్రజా సమస్యల పరిష్కారమే.. ఇంటింటికీ సిపిఐ

**ప్రజాపక్షం/భూధన్ పోచంపల్లి :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఇంటింటి సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ పోచంపల్లి మండల సమావేశం ఆదివారం పెద్ద రావులపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఇంటింటి సిపిఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మదర్ డైరీ పెండింగ్ పాల బిల్లులను వెంటనే చెల్లించాలని మూసి ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోదల్ల నాగభూషణ్, పబ్బు యాదయ్య, భీమవరం నరసింహ, సంఘం గణేష్, కుమ్మ బాల నరసింహ పాల్గొన్నారు.

### నియోజవర్గ ప్రజలకు సాగునీరు అందించాలి



**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలంలోని ఎర్ర గుంటపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఇంటింటికి సిపిఐ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి పాల్గొని ఆదివారం ఇంటింటికి తిరుగుతూ పార్టీ విరాళాలు సేకరణలు చేస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నక్కలగండి సొరంగ మార్గంకు పూర్తి బడ్జెట్ కేటాయించి డిండి లిఫ్ట్ ఇరిగేషన్‌ను, సింగరాజుపల్లి, గొట్టిముక్కల, శివన్నగూడెం ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు సాగు నీరు అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మైనోద్దిన్, డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మధుసూధన్‌రెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీనయ్య, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు వినయ్‌కుమార్, లక్ష్మయ్య పాల్గొన్నారు.



### సినీ నటి వైష్ణవి చైతన్య సందడి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** బేబీ మూవీ ఫేమ్ సినీ నటి వైష్ణవి చైతన్యం ఆదివారం సూర్యాపేట పట్టణంలో సందడి చేసింది. ఎం.జి. రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన షీ నీడ్స్ షాపింగ్ మాల్‌ను ఆమె ప్రారంభించేందుకు విచ్చేసింది. షాపింగ్ మాల్ నిర్వాహకులు ఆమె ప్రారంభోత్సవానికి వస్తున్న విషయాన్ని గత కొద్ది రోజులుగా భారీగా ప్రచారం నిర్వహించడం, భారీ కటౌట్లు ఏర్పాటు చేయడంతో ఆమెను చూసేందుకు జనం ఎగబడ్డారు. దీంతో రోడ్డును పోలీసులు బ్లాక్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ షీ నీడ్స్ షాపింగ్ మాల్ సూర్యాపేటలో ఏర్పాటు చేయడం ఈ ప్రాంత మహిళలు, యువతకు ఎంతో ఉపయోగకరమన్నారు. సరసమైన ధరలకు నాణ్యమైన దుస్తులను అమ్మి వినియోగదారుల మనసులను చూరగొనాలని నిర్వాహకులను కోరారు.



## యోగా శిక్షణ శిబిరం ప్రారంభం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : మండలంలోని ఇంద్రియాల గ్రామంలో గ్రామపంచాయతీ పాలకమండలి సహకారంతో బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సర్పంచ్ ధీరావత్ వెంకటేష్ యోగా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ప్రతిరోజు ఉదయం గంట వరకు జరిగే యోగ క్లాసులు గ్రామ ప్రజలు ఈ అవకాశాన్నీ వినియోగించుకోవాలని సర్పంచి కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సీతా భాస్కర్, యోగ శిక్షకురాలు కోయడ సంధ్య, ఉపాధ్యక్షులు కొయ్యడ లింగస్వామి, కడివేరు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చింతల రామ కృష్ణ, కోశాధికారి కొండమడుగు మల్లేష్, సహకార కార్యదర్శ బాలరత్నం పాల్గొన్నారు.

## నరసింహకు మాతృవియోగం



**ప్రజాపక్షం/రామన్నపేట** : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణానికి చెందిన టిఆర్ఎస్ తెలంగాణ ఉద్యమ నాయకులు కందుల నరసింహ తల్లి అనారోగ్యంతో మరణించారు. తెలంగాణ ఉద్యమ నేత ప్రజాసేవకుడు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్, కందుల పార్వతమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుల నరసింహ, టిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్ పాల్గొన్నారు.

## వధూవరులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన చిప్పలపల్లి లింగయ్య సాలమ్మ కుమార్తె వివాహానికి గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ రామ్ సునీత శివకుమార్, మాజీ ఉపసర్పంచ్ చల్ల అనిత సత్య ప్రకాష్, నోముల దశరథ, సామాజిక కార్యకర్త నోముల యాదగిరి, ముత్యాల బిక్షం, నోముల చిరంజీవి, ఆవుల శ్రీధర్, చిప్పలపల్లి జితేందర్, చిప్పలపల్లి సురేష్, చిప్పలపల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'సినాప్స్'విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టణంలోని సినాప్స్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు టి.సురేందర్‌రెడ్డి, జె.గిరిధర్ రెడ్డిలు మాట్లాడుతూ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో బి.సంజన 465, కె.శ్రీవల్లి 463, సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో ఎస్‌కె.నస్రీన్ 985 మార్కులు సాధించిన కళాశాలను అగ్రస్థానంలో నిలిపారని అన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లతోపాటు అధ్యాపకులు అభినందించారు.

## చిన్నారికి 'హెల్పింగ్ హ్యాండ్స్' చేయూత




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** దేవరకొండ మండల కేంద్రంలోని 6వ వార్డుకు చెందిన దువ్వ ప్రవీణ్‌కుమార్ కుమార్తె భావన ఇటీవల అనారోగ్యానికి గురయింది. ఆర్థిక ఇబ్బందులతో దువ్వ ప్రవీణ్‌కుమార్ కొండమల్లేపల్లి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులను సంప్రదించడంతో వారు స్పందించి ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలో ఆ చిన్నారి వైద్యానికి ఖర్చు అయ్యే రూ. 15వేలను సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి చేతుల మీదుగా హెల్పింగ్ హ్యాండ్స్ కార్యాలయంలో చిన్నారి తండ్రి ప్రవీణ్‌కుమార్‌కు అందజేశారు. ఆపదలో ఉన్న వారిని మానవత్వా దృక్పదంతో ఆదుకోవడం హర్షనీయం అని సర్పంచ్ యుగేందర్‌రెడ్డి అన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులను అభినందించారు. దువ్వ ప్రవీణ్‌కుమార్ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు ఏరుకొండ రాము, కూన భానుచందర్, బొడ్డుపల్లి మల్లికార్జున్, ఆడెపు సతీష్, పిల్లి మల్లేష్, కుంభం గిరి, గిరి వెంకటయ్య, ఎండి. లతీఫ్, పరమేష్, సుబ్బు, గోవర్ధన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## గిట్టుబాటు ధర అందేలా చర్యలు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ (ఆత్మకూర్(ఎస్))** : రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూర్(ఎస్) మండలంలోని మంగలి తండ గ్రామంలో ఎఫ్‌పిఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటను విక్రయించుకోవడం వల్ల నష్టాలు తగ్గి లాభాలు పెరుగుతాయన్నారు. కందగట్ల, మంగలి తండ పరిసర గ్రామాల రైతులకు ఈ కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లునావత్ కృష్ణ, శిగ నాగమణి శ్రీనివాస్, గోగుల పద్మ సత్తిరెడ్డి, భూతం లింగయ్య, కోతి గోపాల్‌రెడ్డి, యండి అంజద్‌అలీ, చింతమళ్ల రమేష్, అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి కల్పించాలని రాజశ్యామల యాగం




**ప్రజాపక్షం/మునుగోడు:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలోని శివరామ క్షేత్ర ఆలయంలో రాజశ్యామల యాగం నిర్వహించారు.కాంగ్రెస్ నాయకుడు జంగిలి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ యాగంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.ఉదయం పుణ్యస్నానం ఆచరించిన అనంతరం నియమ నిష్ఠలతో,భక్తి శ్రద్ధలతో యాగంలో పాల్గొని సుమారు నాలుగున్నర గంటల పాటు నిరంతర మంత్రోచ్చారణల మధ్య యాగాన్ని ఘనంగా నిర్వహించారు.యాగం అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించి యాగ ఫలితాన్ని వివరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,జలా వెంకన్న,మిర్యాల వెంకన్న,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి,జాజుల స్వామి గౌడ్,బీసం విజయ్ కుమార్,నడింపల్లి యాదగిరి,జక్కల మహేష్, జిట్టాగోని సైదులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/చండూరు:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ అన్నారు. మండల పరిధిలోని పుల్లెంల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఏఎంసి చైర్మన్ దోటి నారాయణ పుల్లెంల సర్పంచ్ ముక్కాంల వెంకన్న యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి, ఎఎంసి డైరెక్టర్ నల్పరాజు రామలింగయ్య ,ఉపసర్పంచ్ సిహెచ్ ఊషయ్య , జానీ, రాజు,మల్లమ్మ , ఏఈఓ పవన్ , ఎపిఎం యాదయ్య, సిఆర్‌పి దీపిక పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/త్రిపురారం:** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిగా సద్వినియోగం చేసుకొని మద్దతు ధరను పొందాలని నిడనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం సూచించారు.ఆదివారం మండలంలోని దుగ్గేపల్లి గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచి మేకల వెంకట్,వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ రామచంద్రయ్య,ఎస్‌సి నాయకుడు హేమ నాయక్,సిఆర్‌పిలు రేణుక, నాగమణి, చంద్రకళ,ఉప సర్పంచ్ జనార్ధన్,వార్డు సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.



## దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు


**ప్రజాపక్షం/చివ్వెంల** : అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తామని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గుంజలూరు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు ధరావతం వీరన్న నాయక్‌తో కలిసి మొలుగూరి ప్రభావతి ప్రభాకర్ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరువేరుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులు, ఉపసర్పంచ్ దొనకొండ పావని మహేష్, కొప్పు సైదులు, కొనకంచి మల్లయ్య, పెదపోలు చందన, అమరారపు శ్రీనివాస్, తంగెళ్ళ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'ఉపాధి' రక్షణకు ఉద్యమించాలి



**ప్రజాపక్షం/అర్వపల్లి** : ఉపాధి హామీ చట్ట రక్షణకై ప్రతి ఒక్కరు ఉద్యమిద్దామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు అన్నారు. ఆదివారం మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. వ్యకాసం మండల నాయకులు శిగ శ్రీను అధ్యక్షతన జరిగిన మహాసభలో నాయకులు పులుసు సత్యం, కడెం కుమార్, చిన్నబోయిన వీరయ్య, వెంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ధ్వంసం చేసిన వారిపై చర్యలు



**ప్రజాపక్షం/అర్వపల్లి** : మండలంలోని రామన్నగూడెం గ్రామంలోని ఎస్‌టి కాలనీ వద్ద గల గ్రామపంచాయితీ బోర్‌మోటర్ కేబుల్ వైర్, వాటర్ పైపులను, వీధిలైట్లు, స్విచ్‌లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని అట్టి వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న, పంచాయితీ కార్యదర్శి జె. సుధాకర్‌లు కోరారు. ఉదయం గ్రామ పంచాయితీ సిబ్బంది మోటార్ నీళ్లు పెట్టడానికి వెళ్ళగా కాలనీకి వెళ్తున్న మోటర్ పైపులను ధ్వంసం చేశారని గతంలో కూడా గుర్తు తెలియని వ్యక్తులు ఈ విధంగా ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై మండల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామస్తులు కూడా ధ్వంసం చేస్తున్న వారిని గుర్తించాలని కోరారు.

## ఐదవ రోజుకు కార్మికుల సమ్మె

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ**: మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న విద్యుత్ ఆర్టిజన్, పీస్ రేట్ కార్మికుల నిరవధిక సమ్మె ఆదివారం ఐదవ రోజుకు చేరుకుంది. ఆర్టిజన్ సిబ్బంది తమ విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యుత్ మిర్యాలగూడ కార్యదర్శి నర్సింగ్ రాము, అధ్యక్షుడు నెమలి ఆదిరెడ్డిలు మాట్లాడుతూ విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని, ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని కోరారు. విద్యుత్ సంస్థలో అన్ని రకాల అర్హతలు కలిగి ఉండి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారిని సంస్థలో విలీనం చేయాలని కోరారు. కార్యక్రమంలో బైరం అశోక్, వల్లంపట్ల మధు, గాలిబ్‌సాహెబ్, లలిత, ఆనంద్, సరిత, జగదీశ్చంద్ర, కృష్ణమూర్తి, రమణరెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/గరిడేపల్లి: వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ బచ్చలకూరి శ్రీను అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కల్మల్ చెర్వు గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో, తరుణి కార్ డ్రైవింగ్ స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా దాతలు ముందుకు వచ్చి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి గుత్తికొండప్రమీల, బచ్చలకూర నాగశేఖర్, బచ్చలకూర నాగయ్య, అనతం ప్రమీల, అమరారాపు నాగయ్య, వెంకటకృష్ణ, పోతురాజు చంద్రయ్య, కుక్కునూరు గోవర్ధన్, ఎఇవో రువ్వ నర్సయ్య పాల్గొన్నారు.

## ఈవీ టూ వీలర్ సర్వీస్ టెక్నీషియన్ ఉచిత శిక్షణ

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : ఆటోమొబైల్ ఈవీ టూ వీలర్ సర్వీస్ టెక్నీషియన్ ఉచిత శిక్షణకు అర్హత ఆసక్తిగల నిరుద్యోగ యువతీ, యువకులు ఈనెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని స్వామి రామానంద తీర్థ గ్రామీణ శిక్షణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎన్.కిషోర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2 నెలల కాల వ్యవధితో ఎస్ఎస్సి అర్హతగలవారు ఈ శిక్షణకు అర్హులు. అప్లై చేసుకోవాలనుకునే అభ్యర్థులు తమ సర్టిఫికెట్స్ ఆధార్ కార్డు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో సంస్థలోనేరుగా హాజరు కావాలని పేర్కొన్నారు. శిక్షణ కాలములో ఉచిత భోజన వసతి కల్పించనున్నారు. మరిన్ని వివరాల కోసం 8019626321, 9032399530 ఫోన్ నెంబర్లకు సంప్రదించవచ్చు.

## భూమిపూజ కార్యక్రమం



ప్రజాపక్షం/రామన్నపేట : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని బాచుప్పల గ్రామంలో శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమం గ్రామ సర్పంచ్ బాచుప్పల మాధవి భూపాల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సందనబోయిన మహేశ్వరి రవి, ఏఎంసి డైరెక్టర్ దిండిగల సత్తయ్య లక్ష్మమ్మ, బొక్క వెంకటరెడ్డి బాలమ్మ, పిండి మల్లయ్య గంగమ్మ, బాచుప్పల నర్సింహ పద్మ, గుడి చైర్మన్ బొక్క పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజల నాయకుడు బీర్ల

ప్రజాపక్షం/బొమ్మలరామారం : ప్రజల శ్రేయస్సు కోసం ప్రతిక్షణం పరితపించే వ్యక్తి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అని యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గులాని నందరాజు గౌడ్ అన్నారు. మండలంలోని చీకటి మామిడి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చీకటిమామిడి గ్రామానికి హెచ్ఎండిఏ నిధుల ద్వారా రూ.78 లక్షలు సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీలు గ్రామ అభివృద్ధి కొరకు మంజూరు చేసినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/మోటకొండూర్ : మోటకొండూర్ మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో గల మానస విద్యా మందిర్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 1998/1999 విద్యా సంవత్సరం 7వ తరగతి, 2001/2002 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థులు దాదాపు 25 సంవత్సరాల తర్వాత ఒకే చోట చేరి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ముఖ్య అతిథులుగా ప్రధానోపాధ్యాయులు సామ భూపాల్ రెడ్డి, కరస్పాండెంట్ ని నిమ్మ శేఖర్ రెడ్డి హాజరయ్యారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను విద్యార్థులు సాలువలతో ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఉపాధ్యాయులు యండి మదార్, నరసింగ్ రావు, పి.శ్రీనాథ్, నిర్మల, లత బిఎంఆర్ఎస్ విద్యాసంస్థల చైర్మెన్ & మల్లారెడ్డి పాల్గొన్నారు.పూర్వ విద్యార్థులు రాజు, ప్రభాకర్‌రెడ్డి, రవి, రాము, వెంకట్, బాలకృష్ణ, సంతోష్, మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్ గౌడ్, స్నేహలత, సుమలత, సురేఖ, నవనీత, సబిత, రజిత పాల్గొన్నారు.

# భూదాన వజ్రోత్సవాల పాదయాత్ర జయప్రదం చేయండి



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : ఈనెల 18న భూదానోద్యమం మొదలయ్యి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న నేపథ్యాన్ని పురస్కరించుకుని వజ్రోత్సవాలలో భాగంగా ఈనెల 16వ తేదీ నుండి 18 వరకు ఆచార్య వినోబాభావే మొదలుపెట్టిన పాదయాత్ర స్థలం శివరాంపల్లి నుండి పోచంపల్లి వరకు చేపట్టే పాదయాత్రను జయప్రదం చేయాలని పోచంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో వజ్రోత్సవాల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. సంఘమిత్ర, అన్ని చేనేత అనుబంధ సంఘాలు రామచంద్ర రెడ్డి సేవా సంస్థ మున్సిపల్ కౌన్సిలర్లు వివిధ యువజన సంఘాలు నాయకులు పార్టీలకతీతంగా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాదయాత్రలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుడికాల అఖిలాబలరాం రావుల జంగయ్య, పెద్దల చక్రపాణి, కర్నాటి వరలక్ష్మి నరసింహ, మహాజన సంఘం అధ్యక్షులు సీత శ్రీరాములు, సంఘమిత్ర నిర్వాహకులు తడక యాదగిరి, పట్నం కృష్ణకుమార్, పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్, పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ పాల్గొన్నారు.

# ప్రమీలకు ప్రభుత్వ నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగం



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: అత్యవసర వైద్య సేవల్లో 15 సంవత్సరాలుగా నిరంతరం సేవలందిస్తూ అనేక మంది ప్రాణాలను కాపాడిన 108 108 అంబులెన్స్ ఈఎంటి ప్రమీల ప్రభుత్వ నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగాన్ని సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.కనగల్ గ్రామానికి చెందిన ప్రమీల, 108 అంబులెన్స్ సేవల్లో భాగంగా అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందిస్తూ రోగులకు ప్రాథమిక చికిత్స అందించడం ద్వారా మంచి గుర్తింపు పొందారు. తన సేవాభావం, కష్టపడి పనిచేసే నైపుణ్యం, పట్టుదలతో ఈ స్థాయికి చేరుకోవడం విశేషం.గ్రామీణ ప్రాంతానికి చెందిన ఒక మహిళగా అన్ని సవాళ్లను అధిగమిస్తూ ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడం ఆమె కృషికి నిదర్శనంగా నిలిచింది. ఆమె సాధనతో గ్రామానికి గౌరవం తీసుకురావడంతో పాటు యువతకు ప్రేరణగా నిలుస్తోంది.ఈ సందర్భంగా 108 ఉన్నతాధికారులు, సహచర సిబ్బంది, గ్రామస్థులు ప్రమీలను ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## ఉచిత వైద్య శిబిరం

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కంబాల జహంగీర్, పాండు, కృష్ణ యాదవ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నీలిమ హాస్పిటల్ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్, కౌన్సిలర్లు పేరబోయిన సత్యనారాయణ యాదవ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, బబ్బురి శ్రీధర్ గౌడ్ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ముక్కెర్ల అంజలు, పేరబోయిన మహేందర్, కంబాల సాయి తేజ్, పబ్బల నరసింహ, కంబాల సాయి కుమార్, బండి అనిల్ తదితరులు పాల్గొన్నారు. వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.



## ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాపక్షం/నేరేడుచర్ల: నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం పాత నేరేడుచర్లలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు గుండెడ్డి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జమ్మిగడ్డ లయన్స్‌క్లబ్ కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చామంతి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 130 మందికి కంటి స్క్రీనింగ్ చేసి, 34 మందిని కంటి ఆపరేషన్‌కు గుర్తించారు. గ్రామీణ ప్రాంతాలలోనిపేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు కూడా నిర్వహిస్తున్నట్లు క్లబ్ సీనియర్ సభ్యులు దొండపాటి అప్పిరెడ్డి, జిల్లా చైర్‌పర్సన్ బట్టు మధు లు తెలిపారు. త్వరలో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెనేజ్‌మెంట్ బృందం సభ్యులు షేక్ యూసుఫ్, సరికొప్పుల నాగేశ్వరరావు, బాల వెంకటేశ్వర్, ములగడ్డ వెంకట రెడ్డి, బాలు, గుగులోతు రవీందర్ పాల్గొన్నారు.






## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఎండలు అధికమవుతున్న నేపధ్యంలో ప్రజలు, బాటసారుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు, సామాజికవేత్త, పాస్టర్ ధీరావత్ హన్మానాయక్ అన్నారు. ధీరావత్ బోడమ్మ జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు సమాజసేవకు ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. తొలుత బోడమ్మ ఆత్మశాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో రమాబాయి, సుధారాణి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో మొట్ట మొదటి రైతు సంఘం ఏఐకెఎస్



ప్రజాపక్షం/గుండాల; దేశంలో మొట్ట మొదటి రైతు సంఘం ఏఐకేఎస్ అని 1936 ఏప్రిల్ 11న ఆవిర్భవించిన ఏఐకేఎస్ 90 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో ఆదివారం గుండాల మండల పరిధిలోని తుర్కలషాపురం గ్రామంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొమురయ్య ఏఐకేఎస్ జెండా ఎగరవేసి మాట్లాడారు. మండలంలో సాగు, తాగు నీటి కోసం, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలని అనేక పోరాటాలు చేసిందని అన్నారు. నవాబుపేట రిజర్వాయర్ ద్వారా ప్రతి గ్రామానికి సాగునీరు అందించాలని, అసంపూర్తిగా ఉన్న కాలువలను పూర్తి చేసి భూమిని కొల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని పిఏసిఎస్, మండల పరిధిలోని అంబాల గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లను ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల కు ధాన్యాన్ని అమ్మవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోళు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరలను పొందాలని సూచించారు. ఈకార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ కమిటి చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదగిరిగౌడ్, రాంరెడ్డి, సితావో నాగయ్య, సర్పంచ్‌లు ఐలయ్య, అలివేలు, ఏపిఎం వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

## హైటెక్ చలివేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/కోదాడ: స్వర్ణభారతి ట్రస్టు పేరిట సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ట్రస్టు సభ్యులతో కలిసి ప్రారంభించారు. చలివేంద్రం ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాతలు చక్క హరిబాబు, వరగాని రామకృష్ణ, నాగుబండి రంగా లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు నీలా సత్యనారాయణ, ఓరుగంటి ప్రభాకర్, చారుగండ్ల ప్రవీణ రాజశేఖర్, ఓరుగంటి కిట్టు, ఇరుకుల్లా చెన్నకేశవరావు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ ప్రభంజనం

**బైపీసీ,ఎంపీసీ విభాగాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు**



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎస్ఆర్ నల్లగొండ పీజేసీ బ్రాంచ్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అద్భుత ప్రతిభ కనబర్చారు.ఎంపీసీ ఫస్ట్ ఇయర్‌లో జీలకుంట్ల నమిక,ఆకవరం శివాని విద్యార్థినులు 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు.కొలగట్ల నవనీత 466,శీలం నిశాంత్ 465,శ్రీ చరణ్ 465, కొప్పు కృత్య 465,జోగు మధు కిషోర్ 465 మార్కులు సాధించి ప్రతిభ చూపారు.బైపీసీ ఫస్ట్ ఇయర్‌లో పసుపులేటి కిర్తన 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది. కన్నె కంటి శ్రీనిధి 436, వేముల వికాస్ 434, మేక సౌమ్య 432 మార్కులు సాధించారు.సెకండ్ ఇయర్ బైపీసీ విభాగంలో నర్సింగ్ సాయి కిరణ్ 1000 మార్కులకు గాను 995 మార్కులు సాధించి రాష్ట్ర అత్యుత్తమ ర్యాంక్ సాధించారు. అలకుంట్ల హారిక 994 మార్కులు సాధించారు.ఎంపీసీ సెకండ్ ఇయర్‌లో ఎర్ర మాద జ్ఞానేశ్వర్ 992 మార్కులు సాధించగా,వీరమళ్ళ రమ్య 991, కాసర్ల శ్వేత 990, గంధమల్ల విష్ణు వర్ధన్ 988, పువటి సాయి ప్రతాప్ 987 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబర్చారు.విద్యార్థుల విజయంపై ఎస్ ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఏనగందుల వరదారెడ్డి,డైరెక్టర్ సంతోష్ రెడ్డి,సీఈఓ సురేందర్ రెడ్డి,అకడమిక్ డీన్ భరత్ రెడ్డి,నల్లగొండ జోనల్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపాల్ మనోజ్ రెడ్డి,అధ్యాపకులు అభినందనలు తెలిపారు.




## టిజిఎంఎస్ అనాజిపురం విద్యార్థులు సత్తా

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** ఇంటర్‌మీడియెట్ విడుదల చేసిన పరీక్ష ఫలితాల్లో మండలంలోని అనాజిపురం టిజిఎంఎస్ జూనియర్ కళాశాల విద్యార్థినీలు అత్యుత్తమ ప్రతిభ కనపర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో టి. వంశిక 100 మార్కులకు గాను 973, బైపిసి విభాగంలో ఎం. ప్రతిక 1000కి 914 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు. మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపిసి విభాగంలో బి. దీపిక 470 మార్కులకు 436, బైపిసి విభాగంలో స్నేహలత 440 మార్కులకు 389 మార్కులు సాధించినట్లు వివరించారు. వీరితో పాటు మిగిలిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు పొందినట్లు తెలిపారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల మార్గదర్శక వల్లే ఈ విజయాలు సాధ్యమైనట్లు స్పష్టం చేశారు.

## ఎస్ఆర్ఎస్ విద్యార్థుల ప్రభంజనం




**ప్రజాపక్షం/కోదాడ:** ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్ష ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన ఎస్ఆర్ఎస్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ప్రథమ సంవత్సరం ఫలితాలలో వరుసగా 468, 467, 465 మార్కులు సాధించి రాష్ట్ర ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన వేముల వెంకట విశాల్ 468 మార్కులుసాధించి రాష్ట్ర ద్వితీయ ర్యాంకు సాధించారు. డి.చరిష్మా, ఎస్. విమలలు రాష్ట్ర తృతీయ ర్యాంకులు సాధించారు. వైష్ణవి 466, అంజనీ 465 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ద్వితీయ సంవత్సర విభాగంలో అమృత సుధా వర్షిణి 988 మార్కులు, లక్కం రక్షిత 987 మార్కులు, ఎరబోలు శరణ్య 986 మార్కులు సాధించారు. ఇంగ్లీష్ పేపర్‌లో 100కు 100 మార్కులు సాధించిన ఎస్. విమల రికార్డ్ సృష్టించడంతో కళాశాల బృందం వారు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపాల్ వద్దే రాజేష్‌చౌదరి ఆనందం వ్యక్త పర్చారు. ఈ ఫలితాల మాదిరిగానే జెఈఈ మొయిన్స్ అడ్వాన్స్, నీట్ పరీక్షలలో జాతీయస్థాయి ర్యాంకులు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మనోహర్‌రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ, పిఆర్‌వో మల్లికార్జున్ రావు పాల్గొన్నారు.


## గడ్డిపల్లి మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో గడ్డిపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ప్రసన్నకుమారి తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో బెల్లంకొండ యామిని 931 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. తర్వాత స్థానంలో సంజన 882 మార్కులు, బైపిసిలో సలిగంటి లక్ష్మి 858 మార్కులు, జె.ప్రవంతిలు 788 మార్కులు సాధించి మొదటి, ద్వితీయ స్థానంలో నిలిచారు. సిఇసి విభాగంలో మౌనిక 511 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సర విభాగం ఎంపిసిలో డి.లక్ష్మి ప్రసన్న 327 మార్కులు, బైపిసిలో ఎస్.సుప్రీయ 343 మార్కులు, సిఇసిలో ఎ.కీర్తన 227 మార్కులు సాధించారు. దీంతో ఆదివారం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాంపల్లి ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సత్తా



**ప్రజాపక్షం/నాంపల్లి:** ఆదివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి కల్లెట్ల భరత్ 1000 మార్కులకు గాను 981 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానం సాధించాడు. అదే విభాగంలో కావలి సౌమ్య, గుర్రందు భార్గవి 978 మార్కులతో రాణించారు.బైపీసీ ద్వితీయ సంవత్సరంలో కోరె సాయి చరణ్ 945, కొమ్ము శివ 940 మార్కులు సాధించగా, సీఈసీ విభాగంలో దండిగ రాకేష్ 844 మార్కులతో ముందంజలో నిలిచాడు.మొదటి సంవత్సరంలో 125 మందిలో 83 మంది (66 ) ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 121 మందిలో 106 మంది (88 ) ఉత్తీర్ణత సాధించారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ గంధం మోహన్ రావు,ధ్యాపకులు అభినందించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం




**ప్రజాపక్షం/రామన్నపేట :** ఇంటర్మీడియట్ ఫలితాలలో రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారు. ద్వితీ య సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో ఎస్.ధీరజ్ కుమార్ 976/1000, జె.అక్షయ 958/1000, బైపీసీ గ్రూపులో కే.స్వాతి 935/1000, సీఈసీ గ్రూపులో కె.శ్రేష్ఠ 929/1000, ఎంఎల్‌టీ గ్రూపులో కె.నందిని 985/1000, ఆర్.అంజని 971/1000, సిఎస్ గ్రూపులో ఆర్.ప్రశాంతి 903/1000 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో తహసీన్ ఖన్సం 454/470, ఎ.లోకేష్ 442/470, నిహారిక 421/470 బైపీసీ గ్రూపులో ఆర్.జ్యోతి 428/440, హెచ్ ఈసి గ్రూపులో జి.రేణు శ్రీ 467/500, సిజిటి గ్రూపులో తబస్సమ్ 490/500, ఎంఎల్‌టి గ్రూపులో పి.అక్షిత 476/ 500, ఎస్ భవాని 476/500, సిఎస్ గ్రూపులో ఆర్.లోకేష్ కుమార్ 435/500 మార్కులతో ఉత్తమ ఫలితాలను సాధించారు. ద్వితీయ సంవత్సరం జనరల్ గ్రూపులలో 94%, ఒకేషనల్ గ్రూపులలో 96% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం జనరల్ గ్రూపులలో 60%, ఒకేషనల్ గ్రూపులలో 80% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించినందుకు ప్రిన్సిపల్ జగదీష్ అధ్యాపకులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



## మోడల్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/గుండాల;** ఆదివారం వెలువడిన ఇంటర్ మీడియట్ ఫలితాల్లో గుండాల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో ఏ. అర్చన 952/1000 మార్కులు, బైపిసి విభాగంలో అన్నవర్తి శ్రీజ 961/1000 మార్కులు, సిఈసి విభాగంలో టి. మహేష్ 791/1000 మార్కులు, ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో రొయ్యల వెన్నెల 445/470 మార్కులు, బైపిసి విభాగంలో సిహెచ్ నవ్య 415/440 మార్కులు, సిఈసి విభాగంలో ఉషశ్రీ 330/500 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మోడల్ స్కూల్ అండ్ కళాశాల ప్రిన్సిపాల్ జి. రాము అభినందించారు.

## రేస్ విద్యార్థుల ప్రతిభ




**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ఫలితాలలో కోదాడ రేస్ ఐఐటి మెడికల్ అకాడమి విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు రైస్ కళాశాల చైర్మన్ బాణాల వసంతారెడ్డి తెలిపారు. ఎంపిసి విభాగంలో రెడ్డిశ్రీ తేజస్వ 468 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. సిహెచ్ యామిని 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించారు. అలాగే ఎన్.మౌనిక, జి.భవ్యశ్రీ, ఆర్‌శ్రీనిజారెడ్డి, జైనబ్‌లు 466 మార్కులుసాధించి ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థుల క్రమశిక్షణ, పట్టుదల, కఠోర శ్రమ వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధించార న్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ




**ప్రజాపక్షం/మునగాల:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బూర సైదయ్యగౌడ్ తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 94 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 93 మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో 116 మంది విద్యార్థులు హాజరు కాగా 96 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో పి.నవదుర్గ 966 మార్కులు, కొండ శ్రీ వర్షిత 948 మార్కులు, జె.వెంకట వైష్ణవి 947 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో వి.వైష్ణవి 955 మార్కులు, జి.కల్పన 952 మార్కులు, సిఇసి విభాగంలో పి.జయశ్రీ 869 మార్కులు, సిరివెన్నెల 765 మార్కులు సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ బూర సైదయ్యగౌడ్, అధ్యాపకులు అభినందించారు.

## ఇందిరమ్మ ఇల్లు పేదలకు వరం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజలకు వరం లాంటిదని గ్రామ సర్పంచ్ నరేష్ అన్నారు. ఆదివారం మం డలంలోని మగ్గంపల్లి గ్రా మంలో ప్రభుత్వం మంజూ రు చేసిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాన్ని ఆయన ప్రారంభించి బాధితులకు పట్టు వస్త్రాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నిధులతో చేపట్టిన సీసీరోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఉప సర్పంచ్ శక్తి సోని మల్లేష్, వార్డు సభ్యులు వెంకటేష్ పాల్గొన్నారు.

# బైండ్ల కుల పెద్దమనిషిగా కందుకూరు పురుషోత్తం

**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని సల్కునూరు గ్రామానికి చెందిన కందుకూరి పురుషోత్తంను బైండ్ల కుల పెద్ద మనిషిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం జరిగిన బైండ్ల కుల పెద్ద మనుషుల సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామదేవతల పండగలు బొడ్రాయి మైసమ్మ మారమ్మ ఎల్లమ్మ తదితరుల గ్రామదేవతలను పూజించే అర్హతలు ఉన్న బైండ్ల కులస్తులకు ప్రత్యేకంగా గుర్తింపు ఇవ్వాలని అన్నారు.ప్రభుత్వ పథకాలలో వారికి తగిన అవకాశాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద మనుషులు వల్లపు దాసు లింగయ్య,శ్రీరాములు జానయ్య,సత్యం, శేఖర్, శ్రీనివాస్,దర్శన్ రేవతి,సీనియర్ రిపోర్టర్ వల్లభదాసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట** : యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు ఆదివారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. స్థానిక బస్ స్టాండ్ సమీపంలో ఏర్పాటు చేయనున్న ఈ విగ్రహానికి సంబంధించిన కార్యక్రమానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే, విగ్రహ దాతలు గొంగిడి సునీతమహేందర్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. గొంగిడి సునీత మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశభక్తికి, ధైర్యసాహసాలకు నిలువెత్తు ప్రతీక అని కొనియాడారు.


# కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/అర్వపల్లి** : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచులు కర్నాటి వెంకన్న, బొడ్డు ఇందిర, పిఏసిఎస్ ఇంచార్జి బడే సాబ్ అన్నారు. ఆదివారం మండలంలోని రామన్నగూడెం, తిమ్మాపురం గ్రామాల్లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేర్వేరుగా ప్రారంభించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సిఈఓలు మేడబోయిన రామస్వామి, వూర సత్యనారాయణ, సిబ్బంది మహేందర్, శ్రీకాంత్, శ్రీను, సైదులు, వెల్గూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తుర్కపల్లి మండలం, రుస్తాపూర్ మాజీ సర్పంచ్ ఓంకార్ కుమార్తె వివాహ వేడుకలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# అధికార పార్టీ నాయకులు భూదందాలు మానుకోవాలి

**వట్టె జానయ్య యాదవ్**



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 29వ వార్డులో ఉన్న వజ్రా హోమ్స్‌లో 2015 నుంచి 2018 వరకు అన్ని అనుమతులు తీసుకొని సక్రమ రిజిస్ట్రేషన్ పత్రాలు కలిగి ఇండ్లు కట్టుకొని నివాసం ఉంటున్నారని ప్రస్తుతం నల్ల ఉమాజ్యోతిరెడ్డి తప్పుడు దస్తావేజులు సృష్టించి అక్రమంగా అధికార పార్టీ నాయకులు వజ్రా హోమ్స్‌లో స్థలాలను ఆక్రమించుకునేందుకు బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. ఆదివారం వజ్రా హోమ్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నన్ను ఉమా జ్యోతి రెడ్డికి వజ్రా హోమ్స్‌లో ఎలాంటి భూమిలేకుండా తప్పుడు దస్తావేజులు సృష్టించి వజ్రాహోం 9వేల గజాలు తన భర్త చిత్తరంజన్ రెడ్డి పేరా ఉన్నట్లు చూపిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై గతంలో తాను చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం కోర్టు కేసులను క్లియర్ చేసి రిజిస్ట్రేషన్ చేస్తామని నమ్మించి తన వద్ద డబ్బులు తీసుకొని ప్రస్తుతం తప్పుడు పత్రాలతో భార్యాభర్తలు అధికార పార్టీ నాయకులతో అగ్రిమెంట్ చేసుకున్నారని తెలిపారు. ఈ విషయమై సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు కూడా నమోదయిందని అనంతరం తప్పుడు దస్తావేజులు రద్దు చేసుకుంటామని మాట్లాడి తన నుంచి రూ.20 లక్షలు తీసుకొని అమెరికాకు వెళ్ళిపోయిందని అన్నారు. ప్రస్తుతం ఆ తప్పుడు దస్తావేజుల ద్వారా అగ్రిమెంట్ చేసుకున్న అధికార పార్టీని కూడా మోసం చేయగా వారు సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారని తెలిపారు. నల్ల ఉమా జ్యోతిరెడ్డి, నల్ల చింత రంజ న్ రెడ్డిలపై పలు మార్లు చీటింగ్ కేసు అయినప్పటికి మరల మోసం చేయాలని ఆలోచనతో వజ్రా హోమ్స్‌లో ఉన్న ప్లాట్లను ఇండ్ల స్థలాలను ఆక్రమిం చుకునేందుకు అనేక రకాలుగా ప్రయత్నిస్తున్నారని వీరిపై విచారణ చేసి మరల ఇలాంటి మోసాలకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఇంటర్‌లో శ్రీ క్రాంతి కళాశాల విద్యార్థుల ప్రతిభ





**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఆదివారం వెలువడిన ఇంటర్ మీడియట్ ఫలితాలలో మండల కేంద్రంలోని శ్రీ క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ఇంటర్ ద్వితియ సంవత్సరం ఎంపిసి విభాగంలో మనస్విని 990/1000 మార్కులు, బైపిసి విభాగంలో కే. కుమార్ 904/1000 మార్కులు, ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో ఈ. నందిని 412/470, బైపిసి విభాగంలో ఎన్. శ్రావణి 402/440 మార్కులు, సిఈసి విభాగంలో టి. సౌమ్య 440/500 మార్కులను సాధించి ప్రతిభ చాటారు. ప్రతిభ చాటిన విద్యార్ధిని, విద్యార్థులను జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ దుండిగళ్ల అశోక్, ఉపాధ్యాయ బృందం మెమోంటోలు ఇచ్చి అభినందించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి స్పందన హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ కళాశాలలో చదివి ప్రథమ సంవత్సరంలో ఎంపిసి విభాగంలో 464/470 మార్కులను సాధించి ప్రతిభ చాటింది. ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వర్‌రావు స్పందనను అభినందించారు.

# సంపూర్ణ మద్యపాన నిషేధం దిశగా తేర్యాల

## విస్తృతమైన గస్తీలతో పోలీసులు

## మద్యం అమ్మిన వారిని పట్టిస్తే నజరానా

**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూరు మండలంలోని తేర్యాలలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు పరిచేందుకు పోలీసు యంత్రాంగం, నూతన సర్పంచ్ మంత్రి లత స్వామి ఆధ్వర్యంలో యువత ముందుకు వచ్చింది, ఇటీవల గ్రామ పంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో సర్పంచ్‌తోపాటు ఎస్సై అశోక్ బెల్టు షాపులలో మద్యపానం అమ్మడం వల్ల ఎన్నో కుటుంబాలు ఛిద్రం అవుతున్నాయని, గ్రామాలలో మద్యపానం విచ్చలవిడిగా అమ్మడం వల్ల కొంతమంది అదే పనిగా తాగుతూ పనులకు దూరం అవుతున్నారని, కుటుంబంలో ఎన్ని ఇబ్బందులు ఉన్నా మద్య పానానికి అధిక ప్రాధాన్య ఇస్తూ తాగి ఊగుతున్నారని అందువల్లనే సంపూర్ణ మద్యపాన నిషేధానికి పిలుపునిచ్చారు. ఈ కోణంలో పోలీసులు విస్తృతంగా దాడులు నిర్వహించి మద్యం విక్రయదారులకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇక మీదట ఎవరైనా మద్యం అమ్మినట్లైతే తమకు తెలియజేయాలని తెలియజేసిన వారిని పేర్లు గోప్యంగా ఉంచుతామని వారికి తగిన పారితోషికం అందిస్తామని నజరాన ప్రకటించారు. గ్రామంలో కొంతమంది యువకులు గంజాయి లాంటి మత్తు పాదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, అలాంటివారికి సరైన రీతిలో కౌన్సిలింగ్ ఇచ్చి అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారుల పై ఉంది.



గ్రామాలలో బెల్టు షాపులు ఉండడంతో తమ భర్తలు ఒక్కరోజు పనులు చేస్తే నాలుగు రోజులు తాగి ఊగుతున్నారని, ఉదయం 6గంటల నుండి రాత్రి 11 గంటల వరకు మత్తులో ఉండి బార్య పిల్లలను పట్టించుకోవడంలేదని మహిళలు ఆరోపిస్తున్నారు.

**దాడులు నిర్వహిస్తున్నాం..**

మోటకొండూరు మండలంలోని తేర్యాలలో సర్పంచ్, యువత కోరిక మేరకు ముందు సంపూర్ణ మద్యపాన నిషేధం గురించి అవగాహన కల్పించాము, అనంతరం బెల్టు షాపులపై దాడులు నిర్వహిస్తున్నట్లు మోటకొండూరు ఎస్సై డి.అశోక్ తెలిపారు. తేర్యాలలో ఎవరైన దొంగచాటుగా మద్యం విక్రయాలు చేస్తున్నట్లు తెలిస్తే తమకు తెలియజేయాలని కోరారు.

# ఇంటర్ పరీక్ష ఫలితాలలో ప్రతిభ చాటిన విద్యార్థులు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : పోచంపల్లి మోడల్ స్కూల్ చెందిన ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జి.సంగీత904(ఎంపీసీ) ఎస్.అఖిల 828(బిపిసి)పి.ప్రగతి.736 (సీఈసీ) ప్రథమ సంవత్సరం విద్యార్థులు పి.పవన్ కుమార్452(ఎంపీసీ) డి.హారిక 438 (బిపిసి) ఎం.ప్రగతి457 (సీఈసీ) మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం 43% శాతం ద్వితీయ సంవత్సరం 55.8 ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. మహాత్మ జ్యోతిరావుపూలే బీసీ గురుకుల కళాశాలలోనీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు డి.సిద్ధులు 949 (ఎంపీసీ) పి.శివ మణి కంఠ 879(బిపిసి)లు, ప్రథమ సంవత్సరం ఏ.జయ గణేష్ ( 459) ఎంపీసీ జై మత్స్యగిరి 419 (బీపీసీ)టాపర్లుగా నిలిచారు. ప్రథమ ద్వితీయ సంవత్సరాలలో 96.8,90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ మేరకు మోడల్ కళాశాల అధ్యాపకులు పాండాల మహేష్ గౌడ్ ఇతర సిబ్బంది విద్యార్థులకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండలంపరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన లబ్ధిద్దారులైన ఎనిమిది మందికి శివగల్ల ముత్యాలు రూ.32,000, పోతరాజు ప్రదీప్ రూ.59,000, బొప్పని సైదులు రూ.20,000, సింగనబోయిన సునీత రూ.10,000, సింగనబోయిన అభిలాష్ రూ.18,000, పబ్బు బాలరాజు రూ.60,000, చేర్క హరిబాబు రూ.8,500, వేలకుర్తి వినయ్ చారి రూ.56,000 రామన్నపేట మండల మాజి ఎంపీపీ పూస బాలమణి బాలనర్సయ్య చేతుల మీదుగా లబ్దిదారులకి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కప్పల మంగమ్మ రాజు, సింగనబోయిన బాలరాజు, పంది నాగలక్ష్మి రాజు, రాధారపు మహేష్, నల్ల భాస్కర్, కోల్కులపల్లి అంజయ్య, బందేల కిష్టపార్, బాలరాజు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ డ్రెస్సుల బహుకరణ



**ప్రజాపక్షం/డిండి;** అంబేద్కర్ జయంతి సందర్భంగా చెరుకుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి క్రీడా పోటీలకు చెరుకుపల్లి స్పోర్ట్స్ క్లబ్ తరుపున క్రీడాకారులు పాల్గొంటున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారులను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ డ్రస్సులను ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి (ఎంఎస్ఆర్) వారి బ్రదర్స్ కబడ్డీ క్రీడాకారులకు డ్రస్సులను బహుకరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మీసాల రామచంద్రయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాంరెడ్డి, శ్యాంసుందర్, ప్రశాంత్‌రెడ్డి, మల్లికార్జున్, రవీందర్, శేఖర్, నాగార్జున్, స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు చాంద్, వహిద్, శ్రీను, రమేష్, రాంచందర్, రాకేష్, నితిన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతల నివాళి

**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండల కేంద్రంలో కందుల పార్వతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, గ్రామ ఉపసర్పంచ్ మోటె రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నాజర్, జెల్ల వెంకటేశం, వనం చంద్రశేఖర్, మొహమ్మద్ అక్రం, మొహమ్మద్ అన్వర్, గొలుసుల ప్రసాద్,పెద్దపోయిన మణి, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

